క్లుప్తంగా

ఎమ్మెల్యే పెద్దారెడ్డిని గెలిపించండి



ఓటు అడుగుతున్న పేరం గోకుల్‌నాథరెడ్డి

తాడిపత్రిరూరల్: ఎన్నికల్లో ఎమ్మెల్యే పెద్దారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను మున్సిపల్ మాజీ ఛైర్మన్ పేరం నాగిరెడ్డి తనయుడు పేరం గోకుల్‌నాథరెడ్డి కోరారు. పట్టణంలోని శ్రీనివాస పురంలో బుధవారం ఆయన వైఎస్సార్‌సీపీ తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల వల్ల ప్రజల ఆర్థికంగా బలోపేతమవుతున్నారన్నారు. టీడీపీ నాయకుల కల్లబొల్లి మాటలతో ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మీ వద్దకు వస్తారని, వారిని పట్టించుకోవద్దన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పేరం ప్రతాప్‌రెడ్డి, పేరం ఆది, ప్రతాప్, సుబ్బారెడ్డి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి పట్టం కడదాం



ఓం శాంతి కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న బొంబాయి రమేష్ నాయుడు

యాడికి: సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మళ్లీ సీఎంగా పట్టం కడదామని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు కోరారు. బుధవారం సాయంత్రం ఆయన మండల కేంద్రంలోని బుగ్గ రోడ్డులోని ఓం శాంతి కాలనీ, ఆంజనేయ స్వామి కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డిని, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచు అనురాధ, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపీటీసీలు వెంకటనాయుడు, నాగరాజు, రామ్మోహన్, వార్డు మెంబర్ తిరుపతి, రామచంద్ర, బాల పెద్దయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపిద్దాం



ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బాలా రమేష్‌బాబు

యాడికి: ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తాడిపత్రి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి, అనంతపురం ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నేతలు బుధవారం ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని 1, 2, 3 వార్డుల్ల పార్టీ సీనియర్ నాయకుడు బాలా రమేష్‌బాబు, ఆస్పత్రి కాలనీలో సచివాలయాల మండల కన్వీనర్ శివప్రసాద్, గుడిపాడు గ్రామంలో దండు రాముడు, వాసు, మాజీ ఎంపీటీసీ చలమారెడ్డి, రాయలచెరువులోని స్టేట్ బ్యాంకు వీధిలో తలారి నాగేష్, రవికాంత్ చౌదరి, ఉపేంద్ర గౌడ్, జిలాన్ ప్రచారం చేశారు. కార్యక్రమంలో శంకర్, సుబ్బారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, నారాయణ రెడ్డి, వెంకటేష్, రమణ, చౌడయ్య, ఆనంద్ రెడ్డి, రామాంజినేయులు, శేఖర్ రెడ్డి, రామాంజనేయులు రెడ్డి, ఫరూక్, పెద్దపేట లక్ష్మీదేవి పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే గిరిజనుల అభ్యున్నతి



జీపీఎస్ ఉపాధ్యక్షుడు మల్లికార్జున

శింగనమల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే గిరిజనుల అభ్యున్నతి సాధ్యమని గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు మల్లికార్జున అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. విద్య, వైద్యం, రాజకీయ రంగాల్లో దేశంలో ఎక్కడ లేని విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకవచ్చి పేద, గిరిజనుల జీవితాల్లో సీఎం జగన్ వెలుగులు నింపారన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు గిరిజనులకు ఓటు బ్యాంక్‌గానే చూశారని, గిరిజనుల అభివృద్ధికి ఏనాడూ కృషి చేయలేదన్నారు. సీఎం జగన్ రూ.19 వేల కోట్లు ఖర్చు చేసి గిరిజనుల కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారన్నారు. అనంతపురం ఎంపీగా శంకరనారాయణ, ఎమ్మెల్యేగా వీరాంజనేయులుకు గిరిజనులు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

వలంటీర్ల రాజీనామా



రాజీనామా చేసిన వలంటీర్లు

పుట్లూరు: మండలకేంద్రానికి చెందిన 15 మంది వలంటీర్లు బుధవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీఓ దస్తగిరికి అందజేశారు. ప్రజలకు సేవ చేస్తున్న తమపై రాజకీయ పార్టీలు నిందలు వేయడం సరికాదన్నారు. వృద్ధులు, వికలాంగులకు పింఛన్లను ఇంటి వద్ద పంపిణీ చేయకుండా అడ్డుకోవడాన్ని వారు తప్పుపట్టారు.

నయవంచకుడు చంద్రబాబు

- ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ



చిత్రచేడులో మాట్లాడుతున్న తాడిపత్రి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ



వైఎస్సార్‌సీపీలో చేరిన పెద్దపప్పూరు మండలవాసులతో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దవడుగూరు: ప్రజలను మోస చేయడమే లక్ష్యంగా టీడీపీ మేనిఫెస్టో ఉందని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, ఏడీసీసీ బ్యాంకు మాజీ ఛైర్మన్ పామిడి వీరా, నాయకులు తరిమెల గోకుల్‌నాథరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కోటకొండ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారు ప్రచారం ప్రారంభించారు. గోపురాజుపల్లి, మొళకతాళ్ల, చిత్రచేడు, రాంపురం, సి.రామరాజుపల్లి, చిట్టూరు, గంజిగుంటపల్లి, నాగలాపురం, పి.కొట్టాలపల్లి, పి.వీరన్నపల్లి, కొండూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ నయవంచకుడు చంద్రబాబు ఆచరణకు సాధ్యపడని హామీలతో తప్పుడు మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. టీడీపీకి ఓటు వేస్తే రాష్ట్రం అధోగతిపాలవుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలూ కృషి చేస్తున్నారని అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు ఆర్థికంగా బలోపేతం అయ్యారన్నారు. పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమన్నారు. సీఎం జగన్ రైతు భరోసా, ఆరోగ్యశ్రీ, అమ్మ ఒడి తదితర పథకాలను అమలు చేయడంతోపాటు 99 శాతం హామీలు నెరవేర్చారన్నారు. చిట్టూరు నుంచి తరిమెలకు వెళ్లడానికి పెన్నానదిపై శాశ్వత బ్రిడ్జిని నిర్మించామన్నారు. జేసీ సోదరులు తప్పుడు మాటలు చెబుతూ ఎన్నికల సమయంలో ప్రజల వద్దకు వచ్చి తదుపరి ఎక్కడా కనిపించరన్నారు. అలాంటి వారికి ఓటు వేస్తే అరాచకం సృష్టిస్తారన్నారు. ప్రజలను అభివృద్ధి వైపు నడిపించే వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు సీఎం జగన్ అండ

తాడిపత్రిరూరల్/టౌన్: చేనేత కార్మికులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హన్‌రెడ్డి ఆర్థికంగా ఆదుకున్నారని వైఎస్సార్‌సీపీ నాయకుడు హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని చేనేత కాలనీలో బుధవారం ఆయన ప్రచారం చేశారు. చేనేత కార్మికుల ఇళ్లకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. సీఎం జగన్‌తోనే చేనేతల అభ్యున్నతి సాధ్యమన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే చేనేతలకు అందుతున్న సాయం రద్దు అవుతుందన్నారు. వైఎస్ జగన్‌హన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలంటే వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పెద్దారెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు.

- పట్టణంలోని 16వ వార్డులో బుధవారం ఎమ్మెల్యే సతీమణి రమాదేవి ప్రచారం నిర్వహించారు. తాడిపత్రిలో అభివృద్ధితోపాటు ప్రశాంతతను నెలకొల్పిన ఎమ్మెల్యే పెద్దారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని తెలిపారు.
- తాడిపత్రి పట్టణంలోని గానుగ వీధిలో ఎమ్మెల్యే తనయుడు సాయిప్రతాప్‌రెడ్డి ప్రచారం చేశారు. మొదట చౌడేశ్వరీ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు.
- మండలంలోని పెద్ద పోలమడ గ్రామంలో ఎమ్మెల్యే కోడలు మౌనామృతారెడ్డి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీకి ఓటు వేసి సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగించుకుందామన్నారు.
- తాడిపత్రి పట్టణంలోని వడ్లపాలెంలో బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే పెద్దారెడ్డి కోడలు సాయి అర్పితారెడ్డి ప్రచారం చేశారు. అభివృద్ధి, సంక్షేమం కోసం పెద్దారెడ్డికి ఓటు వేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పల్లెనాగేశ్వరెడ్డి, రామేశ్వరెడ్డి, శ్రీనివాసులు, నాగరాజు, మోహన్‌రెడ్డి, సుధాకర్, రమణారెడ్డి, సురేష్, చంద్రలోక, రాము, క్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలంటూ తాడిపత్రి పట్టణంలోని 3,4వార్డుల్లో మైనార్టీ నాయకులు ప్రచారం చేశారు. వార్డు ఇన్‌చార్జ్ గోరాహాజీ, రియాజ్, షబ్బీర్, బాషా పాల్గొన్నారు.
- తాడిపత్రి పట్టణంలోని పాతకోటలో దళిత, క్రిస్టియన్ నాయకులు వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని ప్రచారం చేశారు. పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఎం. జాన్సన్, నాయకులు పాల్గొన్నారు.
- పెద్దపప్పూరు: మండలంలోని గార్లదిన్నె, బొందలదిన్నె, కమ్మవారిపల్లి, కొట్టాలపల్లి, పసలూరు, సుంకేసులపల్లి గ్రామాల్లో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీపీ రామ్మూర్తి రెడ్డి, ఉపాధి హామీ రాష్ట్రకౌన్సిల్ సభ్యుడు వేమనాథ రెడ్డి, జిల్లా పార్లమెంటు జనరల్ సెక్రటరీ రవిప్రసాద్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, జేసీఎస్ కన్వీనర్ పెద్దిరెడ్డి, మండల కన్వీనర్ అమర్‌నాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చేనేత కార్మికుడిని ఓటు అడుగుతున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

ఎమ్మెల్యే సమక్షంలో 50 మంది వైఎస్సార్‌సీపీలో చేరిక

తాడిపత్రిరూరల్: పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం రాత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో 50 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. పెద్దపప్పూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన గంగన్న, ప్రసాద్, చంద్ర, రామక్రిష్ణ, శంకర్, సూర్యనారాయణ, వీరన్న, ఓబులేసు, నాగభూషణం, లక్ష్మీనారాయణ తదిరులకు ఎమ్మెల్యే పెద్దారెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమం, తాడిపత్రిలో ఎమ్మెల్యే పెద్దారెడ్డికి మద్దతుగా నిలవడానికి వైఎస్సార్‌సీపీలో చేరామని వారు తెలిపారు.

వైఎస్సార్‌సీపీకి ఓటు వేయండి



వృద్ధురాలిని ఓటు అడుగుతున్న రమేష్‌రెడ్డి

తాడిపత్రిరూరల్: పట్టణంలోని 5,6 వార్డుల్లో బుధవారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ప్రచారంలో పాల్గొని వైఎస్సార్‌సీపీకి ఓటు వేయలని కోరారు. తాడిపత్రిలో సంక్షేమం అమలు కావాంటే ఎమ్మెల్యేగా పెద్దారెడ్డిని గెలిపించాలన్నారు. టీడీపీ నాయకుల బూటకపు హామీలను నమ్మి మోసపోవద్దన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వల్ల ప్రజల ఆర్థిక పరిస్థితులు పెరిగాయన్నారు. రెండు వార్డుల్లోని ఇంటింటికి వెళ్లి ఓటు అడిగారు. అలాగే పూల వ్యాపారులు, చిరు వ్యాపారులను కలసి వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇవ్వాలని కోరారు.

నేడు మండల సమావేశం

యల్లనూరు: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వీరరాజు బుధవారం తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీపీ, కోఆప్షన్ మెంబర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు హాజరు కావాలన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం



శింగవరంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

- ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

యల్లనూరు: జగనన్న మాట ఇచ్చారంటే ఎంత కష్టం వచ్చినా నెరవేర్చి తీరుతారని, అలాం నాయకుడిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందామని వైఎస్సార్‌సీపీ శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు కోరారు. బుధవారం మండలంలోని శింగవరం, కొత్తపల్లి, గొడ్డుమర్రి, చింతకాయమంద, కొడవండ్లపల్లి, ఆరవేడు, బుక్కాపురం గ్రామాల్లో మన ఊరికి మన వీర కార్యక్రమంలో భాగంగా ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆయనతోపాటు ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం వీరా మాట్లాడుతూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సీఎం జగన్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపినా పచ్చ మీడియా, పచ్చ చెడు ప్రచారం చేస్తున్నారన్నారు. చంద్రబాబు అడ్డగోలు హామీలు, మోసపూరిత వాగ్దానాలు గుప్పిస్తున్నారన్నారు. వాటిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. సీఎం జగన్‌తోనే సంక్షేమ పథకాల కొనసాగింపు సాధ్యమన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు పురుషోత్తంనాయుడు, జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి, సచివాలయాల మండల కన్వీనరు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు ఎర్రిస్వామిరెడ్డి, దంతలపల్లి పెద్దిరెడ్డి, విజయ భాస్కర్‌రెడ్డి, శివనాగిరెడ్డి, పసుపులేటి పద్మావతమ్మ, పసుపులేటి సందీప్‌రాయల్, నాగరంగయ్య, వెంగమునిగారి రమణ, రామాంజినేయులు, మల్లారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'మైనార్టీల సబ్‌ప్లాన్' దేశ చరిత్రలో మైలురాయి



ఫయాజ్‌బాషా

తాడిపత్రి అర్బన్: మైనార్టీల సబ్‌ప్లాన్ అమలు దేశ చరిత్రలోనే మైలురాయిగా నిలిచిపోతుందని వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకుడు హీరాపురం ఫయాజ్‌బాషా అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపీ మైనార్టీస్ కాంపోనెంట్ చట్టం(సబ్‌ప్లాన్) పారదర్శకంగా అమలు చేయడం ముస్లిం మైనార్టీలపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 2019–24 మధ్య కాలంలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా దాదాపుగా రూ.25 వేల కోట్లు ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ఖర్చు చేయడం హర్షణీయమన్నారు. దేశంలో మైనార్టీల కోసం ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేసిన తొలి ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్ నిలిచారన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి 2024 ఎన్నికల మేనిఫెస్టోలో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్న సీఎం జగన్‌కు ముస్లిం మైనార్టీలు బ్రహ్మరథం పట్టడం ఖాయమన్నారు. దివంగత మహానేత డాక్టర్ వైఎస్సార్ కన్నా నాలుగడుగులు ముందుకేసి ముస్లిం మైనార్టీలకు అమలవుతున్న 4శాతం రిజర్వేషన్లను యథాతథంగా అమలు చేస్తూ ఉర్దూ భాషను రెండో అధికార భాషగా గుర్తించి ముస్లిం మైనార్టీల పక్షపాతి అని మరోసారి సీఎం జగన్ రుజువు చేసుకున్నారన్నారు. ముస్లిం రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తామని చెబుతున్న కుహనా లౌకికవాద పార్టీలైన టీడీపీ, జనసేనలు మతోన్మాద పార్టీలతో జతకట్టి రిజర్వేషన్ల ఫలాలు మైనార్టీలకు అందకుండా చేయాలన్న కుట్రకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ముస్లిం ప్రార్థన మందిరాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇవ్వడంపై హీరాపురం ఫయాజ్‌బాషా హర్షం వ్యక్తం చేశారు.

కార్మిక చట్టాలను కాపాడుకుందాం

తాడిపత్రిటౌన్/పెద్దవడుగూరు: కార్మిక చట్టాలను కాపాడుకుందామని సీపీఐ నాయకులు నినాదాలు చేశారు. తాడిపత్రి పట్టణంలోని రంగప్ప కాలనీలో బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు రామాంజినేయులు, నాగరంగయ్య, నారాయణరెడ్డి, చిన్న కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్దవడుగూరు మండలంలోని క్రిష్టిపాడు, పెద్దవడుగూరు గ్రామాల్లో నిర్వహించిన మే డే వేడుకల్లో సీపీఐ నాయకులు నారాయణ, సూర్యనారాయణరెడ్డి, వెంకట్రాముడుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

పెద్దపప్పూరు: స్థానిక పోలీస్ స్టేషన్‌లో మండలంలోని రౌడీషీటర్లకు ఎస్ఐ శరత్ చంద్ర కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎన్నికల నేపథ్యంలో గొడవలకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదని ఆయన హెచ్చరించారు.

నేడు పెద్దారెడ్డి ప్రచారం

పెద్దవడుగూరు: మండలంలోని కోనాపురం, రావులుడికి, చింతలచెరువు, కండ్లగూడూరు, దిమ్మగుడి, చిన్న వడుగూరు, తెలికి, మేడిమాకులపల్లి, లక్ష్మంపల్లి, మల్లేనిపల్లి, ముప్పాలగుత్తి, బుర్నాకుంట, కదరగుట్టపల్లి, క్రిష్టిపాడు తదితర గ్రామాల్లో గురువారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల నాయకులు తెలిపారు. పార్టీశ్రేణులు హాజరు కావాలన్నారు.

నేడు వీరాంజనేయులు పర్యటన

బుక్కరాయసముద్రం: మండలంలోని కొట్టాలపల్లి, రాఘవేంద్ర కాలనీ, బీజేపీ కాలనీ, బోయ కొట్టాల, భద్రంపల్లి, గోవిందపల్లి, జంతలూరు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు 'మన ఊరికి మన వీరా' కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ అంకే నరేష్ బుధవారం తెలిపారు. గురువారం ఉదయం 7.30 గంటలకు కొట్టాలపల్లిలో ప్రచారం ప్రారంభిస్తారన్నారు. పార్టీశ్రేణులు హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.

Format C-1
(for candidate to publish in Newspapers ,TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil)No. 536 of 2011 (PublicInterest Foundation &Ors. Vs.Union of India &Anr.)

Name and address of candidate : **KETHIREDDY PEDDA REDDY,** Son of Late KETHIREDDY RAMI REDDY, Door No.15/1014, Bhagathsingh Nagar, Tadipatri Town-515411, Ananthapuramu District.

Name of political party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

Name of Election : **Legislative Assembly of Andhra Pradesh.**

*Name of Constituency : **151-TADIPATRI Assembly Constituency.**

I, **KETHIREDDY PEDDA REDDY** a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of the Court	Case No. and Dated	Status of Case (s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Honourable Judicial First Class Magistrate, Tadipatri	Cr.No.853/2020 Tadipatri Town Police Station	Under Investigation	U/s.147, Punishment for Rioting, U/s. 148, Punishment for Rioting armed with deadly weapon, U/s.448, Punishment for House trespass, U/s.324, Punishment for voluntarily causing hurt by dangerous weapons or means, U/s.506, Punishment for Criminal intimidation, U/s.149, Every member of unlawful assembly guilty of offence committed in prosecution of the common object.
2.	Honourable Judicial First Class Magistrate, Tadipatri	Cr.No.852/2020 Tadipatri Town Police Station	Under Investigation	U/s.147, Punishment for Rioting, U/s. 148, Punishment for Rioting armed with deadly weapon, U/s.448, Punishment for House trespass, U/s.506, Punishment for Criminal intimidation, U/s.149, Every member of unlawful assembly guilty of offence committed in prosecution of the common object 3(1)(r), anyone who not being a member of a scheduled cast or scheduled tribe intentionally insults or intimidation with intent to humiliate a member of schedule cast or a schedule tribe in any place with in public view 3(1)(s) abuse any member of a schedule cast or schedule tribe by cast name in any place within public view
3.	court for the trail of MLA's and MP's Vijayawada	Cr.No.94/2020 Tadipatri Town Police Station	CC.No.1546/ 2023 Pending Trail The entire case record is transferred to designated court for the trail of MLA's and MP's Vijayawada and yet to be numbered.	U/s171-B Punishment for Bribery U/s 171-E Punishment for Bribery. Sec.343-A of A.P. Municipalities Act, 1965 Any gift, offer or promise by a candidate or his agent or by any other person with the consent of a candidate or his election agent of any gratification, to any person whomsoever, with the object directly or indirectly of inducing. U/s.211 Punishment for corrupt practices of A.P Panchayat Raj Act 1994.
4.	Honourable Judicial First Class Magistrate, Tadipatri	Cr.No. 284/2017 Tadipatri Town Police Station	STC 2/2024 on the file of Honourable Judicial First Class Magistrate, Tadipatri and issue summons to the accused.	188:Punishment for Disobedience to order duly promulgated by public servant. U/S 34: Acts done by several persons in furtherance of common intention
5.	Honourable Judicial First Class Magistrate, Tadipatri	Cr.No. 311/2016 Tadipatri Town Police Station.	STC 1/2024 on the file of Honourable Judicial First Class Magistrate, Tadipatri and issue summons to the accused.	188: Punishment for Disobedience to order duly promulgated by public servant.

(B) Details about cases of conviction for criminal offences:

Sl. No.	Name of the Court & date(s) of order(s)	Description of offence(s) & Punishment imposed	Maximum Punishment Imposed
NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- **KETHIREDDY PEDDA REDDY,**
151-TADIPATRI Assembly Constituency.